


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | ఆదివారం | 11.01.2026 | సంపుటి : 2 | సంచిక :336 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Sunday | 11.01.2026 | volume : 2 | Issue : 336 | Pages : 8 | Cost : 2/-



విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


## సాంకేతిక పరిజ్ఞానాన్ని
# అప్‌గ్రేడ్ చేసుకోవాలి

వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి




**పజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**

హైదరాబాద్, జనవరి 10 : గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్ష ణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు

-మిగతా 2 లో..




# ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి.. మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి

ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి

**తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన తెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.**

**ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు.**

న్యూఢిల్లీ, జనవరి 10 : ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును

-మిగతా 2 లో..



# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొననున్న మోడీ

అహ్మదాబాద్, జనవరి 10 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్

-మిగతా 2 లో..



04

## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్



## ఆ సిరప్ వాడకం నిలిపివేయాలి : తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్

హైదరాబాద్: ఆల్మంట్ కిడ్ సిరప్ వినియోగాన్ని నిలిపివేయాలని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశించింది. సిరప్‌లో ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై విషపూరితమైనట్లు గుర్తించారు. ఈ మేరకు కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్

-మిగతా 2 లో..



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

**రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు.**

హైదరాబాద్, జనవరి 10 : మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో

-మిగతా 2 లో..

# భూ భారతి అక్రమాలపై విచారణ

## లోకాయుక్త ఆదేశం

**హైదరాబాద్, జనవరి 10 :** భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై విచారణకు లోకాయుక్త ఆదేశించింది. సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. భూభారతి చట్టాన్ని వాడుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. జనగామ జిల్లా కేంద్రంలో ఒకే రోజు రూ.8 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ ఛార్జీలు

-మిగతా 2 లో..






## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 156 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 183 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 265 (కిలో) |
| స్కిన్ లెస్ | 302 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹82

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ : జనసేన



హైదరాబాద్: రాబోయే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభించినట్లు ఆ పార్టీ వెల్లడించింది. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నప్పటికీ సాధ్యమైనన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను

-మిగతా 2 లో..

# సినిమా టికెట్ రేట్ల పెంపుతో నాకు సంబంధం లేదు

సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్: రాష్ట్రంలో గతంలోనూ, ప్రస్తుతం సినిమా టికెట్ ధరలు పెంచేందుకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన పలు అంశాలపై విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా వస్తున్న సినిమా టికెట్ ధరల పెంపు అంశంపై విలేకరులు ఆయన్ని

-మిగతా 2 లో..



# పూర్తిగా ఆగిపోయిన మంటలు

అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి

ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్కగ్రామాల ప్రజలు



కోనసీమ, జనవరి 10 : డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరు-సుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి

-మిగతా 2 లో..



# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటిపేజీ తరువాయి)

తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.



# వైద్యులు సామాజిక బాధ్యత మరవవద్దు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభంలో నెట్టిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు. ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ. 2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి




సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి.
మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

(మొదటిపేజీ తరువాయి)

దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు.



బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

# భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావడంతో లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసింది. భూ భారతిలో జరిగే కుంభకోణానికి సీసీఎల్‌ఏ టెక్నికల్ టీమ్ సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమిషనర్, జనగామ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

# ఆ సిరప్ వాడకం నిలిపివేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి హెచ్చరిక అందింది. ఇది ఎవరివద్దనైనా ఉంటే.. వాడకం, విక్రయాలు నిలిపివేయాలని సూచించింది. దీంతో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరిక నోటీసు జారీ చేసింది. పిల్లలకు వాడే సిరప్ కావడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

- భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక
- జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు
- వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, జనవరి 10 :** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఉాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం : జనసేన

(మొదటిపేజీ తరువాయి)

బరిలోకి దింపనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని జనసేన పార్టీ పిలుపు నిచ్చింది.

# మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

**హైదరాబాద్, జనవరి 10:** తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్‌మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# సినిమా టికెట్ ధరల పెంపునకు నేను అనుమతి ఇవ్వలేదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. ఇందుకు ఆయన సమాధానమిస్తూ సినీ ఇండస్ట్రీని పట్టించుకోవడం మానేశానని తెలిపారు. "సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేశాను. 'పుష్ప2' తర్వాత బెనిఫిట్ షోలు, సినిమా టికెట్ ధరలను పెంచమని నా వద్దకు రావొద్దని చెబుతూనే ఉన్నా. ఆ మధ్య వచ్చిన రెండు సినిమాలు, తాజాగా వచ్చిన సినిమా, సంక్రాంతికి రాబోయే చిత్రాలకు సంబంధించి ఏ ఫైలూ నా దగ్గర రాలేదు. అప్లికేషన్ పెట్టుకోవద్దని నేనే చెబుతున్నా. నన్ను ఎవరూ కలవడం లేదు. సంధ్య థియేటర్ ఘటనలో ఒక మహిళ చనిపోయింది. ఎందుకు పరిష్మన్ ఇచ్చానా? అనిపించింది. సంఘటన జరిగిన వెంటనే ఆస్పత్రి వాళ్లు, డీఎంహెచ్‌వో తదితరులతో మాట్లాడి, ప్రతీక్ ఫౌండేషన్ తరపున రూ. 25లక్షల చెక్ ఇచ్చాను. అప్పటికి నిర్మాత కూడా ఎవర్ని పంపలేదు. ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదల కావాలంటే ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ప్రమాదంలో గాయపడిన అబ్బాయిని పెంచి, చదివిస్తానని ఆ తండ్రికి హామీ కూడా ఇచ్చాను" ఇక తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ ధరలు పెంచబోమని ఆ మరుసటి రోజే అసెంబ్లీలో చెప్పాను. ఆ మాటకు కట్టుబడి ఇప్పటివరకూ ఒక్క సంతకం కూడా పెట్టలేదు. నల్గొండకు సంబంధించిన అభివృద్ధి పనులు చూసుకుంటూ, వాటిని సమీక్షించుకుంటూ రాత్రే వచ్చాను. నేను సినిమా పరిశ్రమపై దృష్టి పెట్టదలుచుకోలేదు. సమస్యలు పరిష్కరించాలని కార్మికులు వస్తే, పేద కళాకారుల విషయంలో మాత్రమే నేను జోక్యం చేసుకున్నా. అంతే తప్ప, రేట్లు, బెనిఫిట్‌లకు సంబంధించి ఎలాంటి సంబంధం లేదు. టికెట్ ధరల పెంపు గురించి వస్తున్న జీవోలకు నాకు ఎలాంటి సంబంధం లేదు" అని అన్నారు.

# ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

**న్యూఢిల్లీ, జనవరి 10 :** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ



నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వంససలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన్న ÷ర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.



## పంజాగుట్ట ఆలయంలో బండి సంజయ్ పూజలు

### మోడీ గోత్నామాలతో అర్చన

**హైదరాబాద్,జనవరి 10 :** పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

## మాజీ ఐపీఎస్ భార్యకు టోకరా

- రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు
- ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 10 :** పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ. 2.58 కోట్లు కొల్లగొట్టారు. స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ. 2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయా నని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం

### సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

**న్యూఢిల్లీ, జనవరి 10 :** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

## యూపిలో దారుణ ఘటన

- దళిత మహిళ హత్య.. కూతురు కిడ్నాప్
- రంగంలోకి దిగిన పోలీస్ బృందాలు

**లక్నో, జనవరి 10 :** ఒక యువకుడు దళిత మహిళను హత్య చేశాడు. ఆమె కుమార్తెను కిడ్నాప్ చేశాడు. ఈ సంఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో యువతిని కాపాడి నిందితుడ్ని అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 8న కప్సద్ గ్రామానికి చెందిన దళిత మహిళ, 20 ఏళ్ల కుమార్తె కలిసి నడుస్తూ తమ పొలానికి వెళ్తున్నారు. స్థానిక వైద్యుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేసే 22 ఏళ్ల పారస్ కాలువ గట్టు వద్ద ఆ మహిళలను అడ్డుకున్నారు. యవతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రతిఘటించిన ఆమె తల్లిపై కొడవలితో దాడి చేశాడు. యువతిని కిడ్నాప్ చేసి పారిపోయాడు. కాగా, గాయపడిన దళిత మహిళ అరుపులు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. ఆమెను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. దీంతో ఆ గ్రామంలోని దళిత కుటుంబాలు ఆగ్రహంతో రగిలిపోయాయి. భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆమె కుమార్తెను రక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు, అధికారులు, రాజకీయ నేతల హామీతో నిరసన విరమించారు. దళిత మహిళ మృతదేహానికి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. మరోవైపు నిందితుడు పారస్‌కు మరికొందరు వ్యక్తులు సహకరించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కిడ్నాపైన యువతిని కాపాడేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

## ఉద్యోగులకు ప్రమాద బీమా పథకం

### సుమారు 5.14 లక్షల మందికి లబ్ధి

**హైదరాబాద్, జనవరి 10 :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, పక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది. గతంలోనే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు కూడా ఈ 1.02 కోట్ల బీమాను వర్తింపజేయడం ద్వారా దేశంలోనే తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలుపుతున్నామని భట్టి విక్రమార్క గర్వంగా ప్రకటించారు. ఈ బీమా పథకం ప్రమాదవశాత్తు ఏదైనా అనర్థం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## ఖమ్మం నగరంలో మహిళ దారుణ హత్య

**ఖమ్మం:** ఓ మహిళ దారుణ హత్యకు గురైన ఘటన ఖమ్మం నగరంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాబజార్‌లోని ఓ మాల్ పక్క సందులో సుమారు 35 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని మహిళ రక్తపు మడుగులో పడి ఉన్నారు. స్థానికులు సమాచారం అందించగా ఖమ్మం ఒకటో పట్టణ ఎస్సై మౌలానా ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతురాలిని భద్రాచలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడి భార్య ప్రమీలగా గుర్తించారు. పిల్లలు పుట్టలేదని కొన్నేళ్లుగా భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. ప్రమీలను కొద్దినెలలుగా భర్త స్నేహితుడు శ్రావణ్ వేధిస్తున్నాడు. నెల క్రితం.. భద్రాచలంలో అతడిపై ప్రమీల కుటుంబ సభ్యులు కేసు పెట్టారు. తనకు సహకరించకపోగా కేసు పెట్టినందుకు ఆమెను శ్రావణ్ కత్తితో పొడిచి చంపి ఉంటాడనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

## అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

### నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

**అయోధ్య, జనవరి 10 :** అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ యువకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది (÷ుతిబిజీ ఖీజీబనీతి) సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

**న్యూఢిల్లీ, జనవరి 10 :** ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు.

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

- హైదరాబాద్- విజయవాడ మధ్య వాహనాలు బారులు
- ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన

**హైదరాబాద్, జనవరి 10 :** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు.



## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

### రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 10 :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ. 3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా విడిపించింది. మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.



## శ్రీవారిని దర్శించుకున్న తలసాని

**తిరుమల, జనవరి 10 :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం తన కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామివారి దర్శనం అనంతరం బయటికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు.తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని తలసాని ఆకాంక్ష వెలిబుచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 10 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, ఆంతప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!



**గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి.**


ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు.

చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళల్లో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మాతరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10–15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి.

అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి–5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

- ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో మార్పులు
- రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం



**అమరావతి, జనవరి 10 :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రస్తుతం బలపడుతూ కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం ప్రభావం వల్ల ఏపీలోని పలు జిల్లాల్లో వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని చెప్పుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల్లో ఏర్పడిన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. వాయుగుండం వల్ల ఏపీలో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం ప్రస్తుతం దక్షిణ భారత తీరం వైపు పయనిస్తోందని తెలిపారు. వాయుగుండం ప్రభావం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, శ్రీలంక తీర ప్రాంతాల్లో వాతావరణం వేగంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ వాయుగుండం ప్రభావంతో శని, ఆదివారాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. వాయుగుండం ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాలు, రాయలసీమ జిల్లాల్లో మేఘావృత వాతావరణం నెలకొంది. ముఖ్యంగా తూర్పు దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా వర్షపాతం పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతితో పాటు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీపై పూర్తిగా లేకపోయినా, దాని అనుబంధ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. రైతులు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తీవ్ర వాయుగుండం ఉత్తర శ్రీలంకలోని ట్రింకోమలీ జాఫ్నా మధ్య ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటిన తర్వాత ఇది క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గంటకు సుమారు 13 నుంచి 15 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం వాయువ్య దిశగా కదులుతోందని తెలిపారు. ఈ వాయుగుండం శ్రీలంక తీరాన్ని దాటే సమయంలో ఆకాశం మేఘావృతంగా ఉండడంతో పాటూ బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. సముద్రతీర ప్రాంతాల్లో గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని.. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో సముద్రం అలజడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో ఏపీ తీర ప్రాంతాల మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా తీర ప్రాంతాల్లో సముద్రం ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించారు. వర్ష సూచన ఉన్న జిల్లాల్లోని రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. కోత దశలో ఉన్న పంటలను రక్షించుకోవాలని పేర్కొన్నారు. నీటి నిల్వలు ఏర్పడకుం డా చూడాలని తెలిపారు. పంట పొలాల్లో కాలువలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచించారు. వర్షాల కారణంగా ప్రస్తుతం ఉన్న చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా ఉత్తర కోస్తాలో పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందని వివరించారు. చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించింది. ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. అవసరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 48 గంటల్లో వర్ష తీవ్రత క్రమంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. శ్రీలంక తీరం దాటిన తర్వాత వాయుగుండం బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. అయితే స్థానిక వాతావరణ పరిస్థితులను బట్టి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు అనూహ్యంగా కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

- జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు
- అడ్డుకొని తీరుతామంటున్న పోలీసులు



**అమలాపురం, జనవరి 10 :** సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు తోంది. కోడి పందేలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు 'సై' అంటుంటే పోలీసు అధికారులు మాత్రం 'అడ్డుకుంటామని అంటున్నారు. అయినా షరా మామూలుగానే కోడి పందేలు, గుండాటలు, పేకాట పోటీల వంటివి నిర్వహిం చడానికి బహిరంగంగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 50కు పైగా బరుల్లో జూద క్రీడలు నిర్వహిం చడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లాలో ఐ.పోలవరం మండలం మురమళ్లలో వీరేశ్వరస్వామి ఆలయానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేస్తున్న పందెం బరి ఈసారి వీఐపీలకు ఆతిథ్యం ఇవ్వనుంది. సర్వ హంగులతో ఇక్కడ ఏర్పాట్లు సిద్ధమవు తున్నాయి. ఇప్పటికే ప్రత్యేక గ్యాలరీలు, వీఐపీల కోసం భారీ షెడ్లు ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు బిజీబిజీగా ఉన్నారు. అదేవిధంగా కాట్రేనికోన మండలం చెయ్యేరులో భారీ స్థాయిలో పందేలు నిర్వహించనున్నారు. ముమ్మిడివరం మండలం రాజుపాలెంలో ఏటా మాదిరిగానే ఈసారి భారీ స్థాయిలోనే కోడి పందేలు నిర్వహించనున్నారు. ఇక్కడ పందేల ముసుగులో నిర్వహించే గుండాట నిర్వహించేందుకు గాను రూ.5.50 లక్షలు గ్రామాభివృద్ధికి కేటాయించే విధంగా ఒప్పందాలు జరిగాయి. అంతేకాకుండా అల్లవరం, మలికిపురం, సఖినేటిపల్లి, రావులపా లెం, పి.గన్నవరం, రాజోలు, కొత్తపేట, ఐ.పోలవరం, ఆయినవిల్లి, అంబాజీపేట మండలాలతో సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాంతాల్లో పందేల నిర్వహణ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మరోవైపు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశాలతో పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఆయా మండలాలకు చెందిన పోలీసు అధికారులు బరులు జరిగే ప్రాంతాల వద్ద ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు దిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

- వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా
- కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా
- మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం

**హైదరాబాద్, జనవరి 10 :** కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసిన వారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మర్జెన్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

# సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

## హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్

**హైదరాబాద్, జనవరి 10 :** ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్–విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి. ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది.



చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడింది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో ప్లలెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్‌లు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్ తో కిటకిటలాడుతున్నాయి.



## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పీటిసి సభ్యులు ద్రోణవల్లి సతీష్

**బీర్కూర్, రాజముద్ర న్యూస్ :** బీర్కూర్ మండలం వీరాపూర్ దుబ్బ గ్రామానికి చెందిన మచ్చూర్ ప్రహ్లాద్ అనే యువకుడు ఈనెల 3న మానసిక ఆందోళనతో వెల్లుల్లి రసం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు, 9 నెలల గర్భవతి భార్య ఉన్నారు. మళ్లీ ఎక్కడ ఆడపిల్ల పుడతాదని మనస్థాపంతో వెల్లుల్లి రసం తాగి చికిత్స పొందుతూ నిజామాబాద్ జనరల్ ఆసుపత్రిలో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న బీర్కూర్ మాజీ జెడ్పీటిసి సభ్యులు ద్రోణావళి సతీష్ శనివారం వారి ఇంటికి వెళ్లి 22,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. చిన్న వయసులో ప్రహ్లాద్ మరణించడం విచారకరం అన్నారు. చిన్న వయసులోనే పిల్లలు తండ్రిని కోల్పోవడం బాధాకరం అన్నారు. ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, ప్రతాప్ సింగ్, బాలాజీ, ఇస్తారి పాల్గొన్నారు.




## కూకట్‌పల్లిలో ఘనంగా 'ఏసుదాస్ జన్మదినం

**కూకట్‌పల్లి, రాజముద్ర న్యూస్:** ప్రముఖ గాయకుడు, గానగంధర్వుడు కె.జె. ఏసుదాసు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన 'స్వరరాగ గంగా ప్రవాహమే' పాటల కార్యక్రమం శ్రోతలను అలరించింది. అను సిస్టర్స్ , శ్రీ సుమధుర ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా, ఈ కార్యక్రమానికి సంతోష్ వేలు, వెంకట కిషన్ రావు, బీజేపీ నాయకుడు కె. దుర్గాప్రసాద్, ఎల్లం నాయుడు, నాగేశ్వరరావు, నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏసుదాసు తన అద్భుతమైన గాత్రంతో భారతీయ సినీ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. ఏసుదాసు గతంలో పలు సినిమాల్లో పాడిన చిరస్మరణీయ గీతాలను గాయనీగాయకులు ఆలపించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాయకులు పి. అనురాధ, కె. శ్రీదేవి, వి. రేవతి, భీంరావు, కృష్ణ ప్రసాద్, శశికుమార్, మూర్తి వేదుల,మాన్సింగ్, కాశీ , శ్రీశైలం, సబిత, ప్రేమ్ సాగర్, తదితరులు తమ గాత్రంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ఏసుదాసు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రభాకర్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ యతీశ్వర్ గౌడ్

**ఆత్మకూర్( ఎం).రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం రాగాపురం గ్రామం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ నల్గొండ శ్రీ సాయి రక్ష హాస్పిటల్ ఎండి తౌనుపునూరి ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టువంటి రాఘపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్ రాఘపురం గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని ఆయనను మర్యాదపూర్వకంగాకలవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటేష్ బాకీ శ్రీధర్ కూరెళ్ళ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**ఆత్మకూర్ (ఎం). రాజముద్ర న్యూస్:** గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. ఆత్మకూరు మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ రామలింగయ్య తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకుని, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, మత్స్యగిరి,జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి,సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ తండ రమేష్,మండల నాయకులు బండి ఉప్పలయ్య,కోల సోమేష్, పొడుగు వెంకటేష్, మణికాంత్ టోర్నీ నిర్వాహకులు సుభాష్ రెడ్డి, మహేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- మోడల్ మున్సిపాలిటీగా ఏదులాపురం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీలో శుక్రవారం ఆయన పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. అదే విధంగా నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు పొంగులేటి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని భరోసా ఇచ్చాడు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామ ని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని,ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇంది రమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటులో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని,రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,ఆర్అండ్ బి ఎస్ఈ యాకోబు,పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,తహసిల్దార్ రాంప్రసాద్,మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రెజ్లింగ్‌లో రాణించిన 263 డివిజన్ నాగులపల్లి యువకుడు విక్రమ్

**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడడమే కాకుండా, పథకాలు కూడా సాధించడంతో వారి యొక్క వ్యక్తిగత ప్రతిష్ట తో పాటు వారి ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా చేస్తాయి. ఇటువంటి క్రీడాకారులను ప్రోత్సహించాలని తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు అన్నారు. మూడవ జాతీయస్థాయి గ్రాప్లింగ్ ఛాంపియన్షిప్ 2026 రెజ్లింగ్ పోటీలో గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలోని క్రీడాకారులు తమ సత్తాను చాటారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఇందులో 24 పథకాలను ఈ క్రీడాకారులు సాధించడం విశేషం అందులో తొమ్మిది బంగారు పథకాలు 6 వెండి పథకాలు తొమ్మిది కాంస్య పథకాలు సాధించారు.



## గీతాంజలి మోడల్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

**కూకట్ పల్లి, రాజముద్ర న్యూస్:** కెపిహెచ్బి ఏడవ ఫేస్ లోని గీతాంజలి మోడల్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా పిండి వంటలు, భోగి మంటలు, గంగిరెద్దులు లతో విన్యాసాలు చేసి అలరించారు. సంక్రాంతి పండుగ ఎలా చేసుకుంటామో అలా చేసి చూపించి చిన్నారులకు కళ్ళకు కట్టే విధంగా చూపించారు స్కూల్ యాజమాన్యం. అలాగే చిన్నారులు ప్రతి ఒక్కరు చిత్ర చిత్ర వేషధారణలో అలరించారు. ప్రిన్సిపల్ చిన్నారులను ప్రతి ఒక్కరిని ఆశీర్వదించి మంచి భవిష్యత్తు ఉండాలని అలాగే సంక్రాంతి పండుగ అంటే ప్రతి ఒక్కరు సంతోషంగా ఉంటూ ఒకరికి ఒకరు ఆప్యాయంగా పులకరించుకుంటూ ఆనందంగా చేసుకునేది సంక్రాంతి పండుగ ఇలాంటి పండుగను అందరూ సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి జిల్లా రథసారధి ఉట్కూరి అశోక్ గౌడ్

**ఆత్మకూర్ (ఎం). రాజముద్ర న్యూస్:** భారత జనతా పార్టీ ఆత్మకూరు( ఎం). మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమనాథ స్వామి ఆలయం పైన దాడి జరిగి 1000 సంవత్సరాలైన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ విచ్చేసిమాట్లాడుతూ 1026 జనవరి లో గజిని మహమ్మద్ అమర్నాథ్ ఆలయం పై దాడి చేసి మందిరాన్ని కూల్చివేశాడు విశ్వసం నాగరికతకు సంబంధించిన ఈ గొప్ప చిహ్నంపై అనాగరిక దండయాత్ర జరిగి 2026 నేటికి 1000 సంవత్సరాలు పూర్తవుతుంది సోమనాథ్ మందిరం ఈ 1000 సంవత్సరాల సహనాన్ని పునర్జీవనాన్ని పునర్జీవనాన్ని నిరంతరం నిలబద్దడానికి గుర్తుగా ఈ సంవత్సరానికి సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకుంటాం ఈ 1000 సంవత్సరాల ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ ఆలయం ఇప్పటికే సగర్వంగా వైభవపేతముగా నిలబడింది ఈ మందిరం నిర్మాణం 75 వ వార్షికోత్సవం కూడా 2026లోనే జరుగుతుంది 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెర్చారు,1026 దండయాత్ర మూడు రోజులు పాటు జనవరి 8 9 10 కొనసాగింది ఈ ఉదయ విధారక గాయాన్ని స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నీరాజనం



అర్పిస్తూ ఈరోజు శివాలయంలో ఓంకార మంత్రాన్ని జపిస్తూ అభిషేకాలు అర్చనలు పూజలు హారతులు ఘనంగానిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి పాండురంగారెడ్డి బండారు సత్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి పుల్లాయి గూడెం సర్పంచ్ నరాల రామలింగం ఆత్మకూరు ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ బిజెపి నాయకులు లోడ్ వెంకటయ్య యాస వెంకట్ రెడ్డి పరకాల రాంబాబు యాస శ్రీనివాస్ రెడ్డి మజ్జిగ లక్ష్మణ్ బబ్బూరి శివలింగం ఎండి అబ్బాస్ ఉప్పలయ్య ఉదయ్ బండారు సాయి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ కాలభైరవ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఇసన్నపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో నూతనంగా నియమితులైన చైర్మన్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరై, ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "నేను పుట్టింది, పెరిగింది ఈ శ్రీ కాలభైరవ స్వామి చెంతనే. పుట్టిన నేలకు సేవ చేసే అదృష్టం అందరికీ రాదు. ఆ అదృష్టం నాకు లభించింది. నా చేతుల మీదుగా ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం జరగడం ఎంతో సంతోషంగా ఉంది" అని తెలిపారు. దక్షిణ కాశిగా పేరొందిన ఈ ఆలయ అభివృద్ధి కోసం తొలిసారిగా అసెంబ్లీలో గళం విప్పి మాట్లాడానని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి మన అందరి బాధ్యత అని, కమిటీ సభ్యులు నిత్యం ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, ఆలయ సంప్రదాయాలు, కట్టుబాట్లను



కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్ చింతల శంకర్ కు మరియు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసన్నపల్లి సర్పంచ్ దోకి లచ్చయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకుడు గిరెడ్డిమహేందర్ రెడ్డి, శిలా సాగర్, సర్పంచులు,అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాబు చనిపోవడం వలన వారి కుటుంబానికి 2000 ఆర్థిక సాయం 50 కిలోల బియ్యం, అలాగే బుద్ధ రణవిత్ కుమార్ చనిపోవడం వలన వారి కుటుంబానికి 3 000 రూపాయలు 50 కిలోల బియ్యం మాజీ సర్పంచ్ కందూరి లింబాద్రి ఆర్థిక సహాయంగా తన వంతు సహకారం అందజేశారు ఇకమీదట మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు,వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. 64 మంది మహిళలు,యువతులు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పోటీలో పాల్గొని రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులను స్థానిక సర్పంచ్ కృష్ణవేణి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం అధ్యాపకురాలు డాక్టర్.గుండా స్రవంతితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు. తుదపరి మొదటి,ద్వితీయ,తృతీయ విజేతలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలు మొదటి బహుమతి ఎలగందుల నజీమ,ద్వితీయ బహుమతి కంది నాగమణి,తృతీయ బహుమతి సంద్ర పుష్పలతకి డాక్టర్ స్రవంతి,సర్పంచ్ కృష్ణవేణితో కలిసి ఆమె బహుమతులను ప్రధానం చేశారు. అదే విధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,వార్డు సభ్యులు మంద నవ్య,మంద చంద్రశేఖర్,ఆడెపు మధు,పిట్టల వేణు,కాంగ్రెస్ నాయకులు తాహేర్ హుస్సేన్,టిడిపి నాయకులు అడపా శివ, దామళ్ల కోటి, బోగి అశోక్,ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులందరికీ భీమా సౌకర్యం

**పఠాన్ చెరువు, రాజముద్ర న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం లోని రెగ్యులర్ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు చేయనుంది. ఈ బీమా పథకం ద్వారా విధి నిర్వహణలో లేదా అనుకోని ప్రమాదాల్లో ఉద్యోగులు మ-రణిస్తే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు



5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకం ద్వారా ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారని సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు తెలిపారు.



## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి

**ఆత్మకూర్ (ఎం). రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం). మండలం పల్లెర్లలో ఎస్సీ కాలనీ పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఇంట సుఖసంతోషాలతో వికసించాలని కోరుకుంటూ ప్రతి ఒకరికి ముందస్తు సంక్రాతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆత్మకూర్( ఎం). రాజముద్ర న్యూస్ :** ఆత్మకూర్ ( ఎం). మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల అయిలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ జెడ్పీటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచులు సోలిపురం ఎల్లా రెడ్డి,పన్నాల సత్తి రెడ్డి, చిన్నం బీరప్ప, ఇంద్రాల అంజయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు చీూఖ× నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అజయ్ 41 మిరప విత్తనం అద్భుతం

**వాజేడు,రాజముద్ర న్యూస్:** మండల కేంద్రం చంద్రుపట్ల గ్రామానికి చెందిన కుమ్మరి సత్తిబాబు కారికేయ సిడ్స్ వారి అజయ్ 41 మిరప విత్తనం నాటారు. మిరప తోట ఎదుగుదలతో పాటు కాయలు,పూతలతో చాలా అద్భుతంగా ఉండటంతో,శనివారం మిరప తోటను చూడడానికి సుమారు 200 మందికి పైగా రైతులు వచ్చి తోటను వీక్షించారు.పండించిన రైతు మాట్లాడుతూ..చాలా అద్భుతమైన ఎదుగుదలతో పాటు కాపు,పూత,కాయ సైజు పెద్దగా వచ్చిందని,రైతులు అందరూ అజయ్ 41 మిరప విత్తనం నాటడం వల్ల మంచి దిగుబడి వస్తుందని అన్నారు.అజయ్ 41 మిరప తోటను పండించిన రైతులను కంపెనీవారు సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సేల్స్ ఆఫీసర్ శ్రీను గౌడ్, డిస్ట్రిబ్యూటర్,రైతులు పాల్గొన్నారు.



# యువత చూపు బీజేపీ వైపు

## ప్రభారీ జ్వాలా నర్సింహారావు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఎదిగి,అధికారంలోకి రావడం ఖాయమని నేలకొండపల్లి ప్రభారీ జ్వాలా నరసింహారావు అన్నారు.భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన శనివారం భైరవునిపల్లి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు నివాసంలో బూత్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ నిర్మాణానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసిన వారే నాయకులుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు.అదే విధంగా కేంద్రంలోని బిజెపి పథకాలను, మోదీ జనరంజక పాలనను ప్రజలకి చేరేలా కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు.మండల అధ్యక్షులు సుధాకర్ నేతృత్వంలో బిజెపి గ్రామ,గ్రామాన బలోపేతం అవుతుందన్నారు.ప్రజలు,యువత,మహిళలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భువనాసి దుర్గారావు,సూరేపల్లి జ్ఞానరత్నం,కోటి హనుమంతరావు,నున్నా రవి,మండల నాయకులు గెల్లా చక్రపాణి,సయ్యద్ మోహినుద్దీన్,కాళంగి వెంకటేశ్వర్లు, లింగనబోయిన వెంకటేశ్వర్లు,కందరబోయిన గోపి,దేశబోయిన వేణుబాబు,కొండా హర్షవర్ధన్, గెల్లా నాగసాయి,జెల్లా సురేష్,కొదమగండ్ల స్వామి దాస్, రామారావు,బానోత్ శ్రీనివాసరావు,కట్టా అప్పారావు,జోగుపర్తి నారాయణ,తదితరులు పాల్గొన్నారు



# రేషన్ షాప్, ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పేదలకు ఇండ్ల స్థలాలు,రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు.ఈ మేరకు ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ కాలనీలో శనివారం సీసీ రోడ్డు శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి పొంగులేటి కి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ ఏదులాపురం పాత పంచాయతీ పరిధిలోని పేదలు ఇండ్ల స్థలాలు లేక అనేక సంవత్సరాలుగా గుడిసెలు, కిరాయి ఇళ్లలో మగ్గుతున్నారన్నారు. అలాగే వరంగల్ క్రాస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో రేషన్ షాపు లేక బియ్యం కోసం అవస్థలు పడుతున్నట్లు వివరించారు.ఈ షాపు రెండు సంవత్సరాల క్రితం టెక్నికల్ అంశం నేపథ్యంలో నిలిచిందన్నారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు దండి రంగారావు పాల్గొన్నారు.



# విద్యావికాస్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కామళ్ల వెంకటరమణ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ స్కూల్ లో శనివారం సంక్రాంతి పండుగ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణతో సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు.విద్యార్థినీలు పోటాపోటీగా రంగవల్లులు తీర్చిదిద్దారు.విద్యార్థులు గాలిపటాలు ఎగరవేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.సంప్రదాయానికి ప్రతీకగా విద్యార్థినీలు రూపొందించిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.దీనికి తోడు ఉపాధ్యాయురాళ్లు సైతం పోటాపోటీగా రంగవల్లులు తీర్చిదిద్దారు.తరగతి గదులను ఆకర్షణీయంగా అలంకరించారు.అనంతరం విద్యార్థినీలు వేసిన రంగవల్లులను పరిశీలించి,విజేతలను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు ఉషారాణి,సునీత,వెంకటరమణ,ఉష శ్రీ,అశ్విని, నాగరాణి,అధ్యాపకేతర బృందం ఉపేందర్,నాగు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యోమగామికి మెడికల్ ఎమర్జెన్సీ

## వచ్చేవారం భూమ్మీదకు క్రూ-11




**కాలిఫోర్నియా :** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఓ వ్యోమగామికి మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా కీలక నిర్ణయం తీసుకుంది. అనారోగ్యానికి గురైన వ్యోమగామిని భూమ్మీదకు తీసుకొచ్చేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. జనవరి 14న క్రూ-11 మిషన్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపింది. జనవరి 15న కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాముల ల్యాండింగ్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవానికి క్రూ-11 మిషన్‌లో నలుగురు వ్యోమగాములు ఆగస్టులో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈ ఏడాది తొలి స్పేస్‌వాక్‌ను నాసా ఇటీవల ప్రకటించింది. జనవరి 8న (అమెరికా కాలమానం ప్రకారం) వ్యోమగాములు మైక్ ఫిన్సీ, జెనా కార్డ్‌మన్ 6.5 గంటల పాటు స్పేస్‌వాక్ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే, చివరి నిమిషంలో దీన్ని నాసా నిలిపివేసింది. క్రూ-11 మిషన్‌లో వెళ్లిన ఓ వ్యోమగామికి మెడికల్ ఎమర్జెన్సీ తలెత్తడంతో స్పేస్‌వాక్‌ను నిరవధికంగా వాయిదా వేసినట్లు ప్రకటించింది. అయితే, గోప్యతా కారణాలు, ప్రొటోకాల్ దృష్ట్యా ఆ వ్యోమగా మి పేరు, వైద్య కారణాలను నాసా బయటపెట్టలేదు. ఐఎస్ఎస్‌లో ఆ వ్యోమగామికి ఎలాంటి గాయం కాలేదని, ప్రస్తుతం వ్యోమగామి ఆరోగ్యం నిలకడగా ఉందని సంబంధిత అధికా రులు వెల్లడించారు. అత్యవసర తరలింపు అవసరం లేదని చెప్పారు. నిజానికి ఈ నెలలో రెండుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో స్పేస్‌వాక్ నిర్వహించాలని నాసా ప్రణాళి కలు చేపట్టింది. జనవరి 8వ తేదీతో పాటు 15న వీటిని నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పుడు తొలి స్పేస్‌వాక్ వాయిదా పడటంతో రెండో షెడ్యూల్ పైనా ప్రభావం పడే అవకాశం కన్పిస్తోంది. ఇదిలాఉండగా.. అంతరిక్ష కేంద్రంలో వైద్య సమస్యలు తలెత్తడం చాలా అరుదు. గతంలో మైక్రోగ్రావిటీ వల్ల వ్యోమగాముల్లో రక్తసరఫరా సరిగా లేకపోవడం, రక్తం గడ్డ కట్టడం వంటి సమస్యలు వచ్చినట్లు సమాచారం. అయితే, ఆ కేసులను కూడా నాసా బయటకు వెల్లడించలేదు. ఇదిలాఉంటే.. షెడ్యూల్ సమయానికంటే ముందుగానే ఒక మిషన్‌ను ముగించడం ఐఎస్ఎస్ 25 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# ఇరాన్‌లో ఆందోళనలు..

## 200 మందికి పైగా మృతి..?



**ఇరాన్ :** ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతోన్న నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 217 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు.. టైమ్ మ్యాగజైన్‌కు స్థానిక వైద్యుడు ఒకరు తెలిపారు. ఒక్క టెహ్రాన్‌లోనే ఈ మరణాలు సంభవించాయని, దేశవ్యాప్తంగా ఈ సంఖ్య మరింత ఎక్కువ ఉండొచ్చంటూ వ్యాఖ్యానించారు. మృతుల్లో ఎక్కువమంది యువకులే ఉన్నట్లు తెలిపారు. ఉత్తర టెహ్రాన్ పోలీస్ స్టేషన్ వెలుపల భద్రతా దళాలు నిరసనకారులపై మెషిన్ గన్లతో కాల్పులు జరపడంతో 30 మంది ఆందోళనకారులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇరాన్‌లో ఉద్రిక్తతల వల్ల అక్కడ ఇంటర్నెట్, ఫోన్ కనెక్షన్‌లను నిలిపివేయడంతో నిరసనలు, మృతుల వివరాలు ప్రపంచానికి తెలియట్లేదని వైద్యుడు తెలిపారు. స్థానిక వైద్యుడు తెలిపిన వివరాలు ఇలా ఉండగా అంతర్జాతీయ మీడియా మాత్రం ఇరాన్‌లో ఇప్పటివరకు 65 మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంటోంది. మరోవైపు ఉద్రిక్తతలపై సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రంప్ చేతులు ఇరాన్ ప్రజల రక్తంతో తడిచాయన్నారు. అమెరికా అధ్యక్షుడిని సంతోషపరచడానికి సొంత వీధులను నాశనం చేసుకుంటున్నారంటూ ఇరాన్ ప్రజలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇరాన్ ప్రజలను కాపాడండి: యువరాజు రెజా పహ్లావి

దేశంలో నిరసనలు కొనసాగిస్తోన్న ప్రజలకు సాయం చేయాల్సిందిగా ప్రవాసంలో తలదాచుకున్న ఇరాన్ యువరాజు రెజా పహ్లావి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు విజ్ఞప్తి చేశారు. నిరసనకారులను అణిచివేయడానికి ఆ దేశ ప్రభుత్వం చేస్తున్న దాడుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంలో అమెరికా జోక్యం చేసుకోవాలని కోరారు.

# జన నాయగన్ వివాదం..


## విజయ్‌కు స్టాలిన్ మద్దతు



**తమిళనాడు :** సెన్సార్‌బోర్డు ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోవడంతో విజయ్ కథనాయకుడిగా నటించిన 'జన నాయగన్' సినిమా విడుదల వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తమ రాజకీయ లబ్ధి కోసం సీబీఐ, ఈడీ, ఐటీ వంటి కేంద్ర సంస్థలను ఉపయోగించుకుంటోందన్నారు. తాజాగా ఈ జాబితాలో సెన్సార్ బోర్డు కూడా చేరిందని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్ట డానికి కేంద్ర ప్రభుత్వం సీబీఎఫ్‌సీని కూడా ఆయుధంగా ఉపయోగిస్తోందని.. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ విషయంలో తమిళనాడు కాంగ్రెస్ నేతలు సైతం విజయ్‌కు మద్దతుగా నిలిచారు. తమిళనాడుపై భాజపా తీసుకునే ఏ చర్యనైనా అన్ని పార్టీలు వ్యతిరేకించాలని లోక్‌సభ ఎంపీ జోతిమణి పిలుపునిచ్చారు. కాగా జననాయగన్ సినిమాకు సెన్సార్ క్లియరెన్స్ జారీ చేయడంలో జాప్యం వెనక కేంద్ర ప్రభుత్వం ఉందనే ఆరోపణలను భాజపా తోసిపుచ్చింది. సెన్సార్‌బోర్డు నియమ నిబంధనల ఆధారంగా బోర్డు సభ్యులు సినిమాల విషయంలో నిర్ణయం తీసుకుంటారని.. దీనిని రాజకీయ దృష్టితో చూడాల్సిన అవసరం లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ అన్నారు.

# పెద్ద సీతయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** పోటు పెద్ద సీతయ్య మరణం కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు అన్నారు.కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పోటు లెనిన్ తండ్రి సీతయ్య వయోభారంతో వారి నివాసంలో తుదిశ్వాస విడిచారు.ఈ సందర్భంగా ఆయన భౌతికకాయాన్ని రాయల,డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ శనివారం సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుమారుడు లెనిన్ కి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా రాయల మాట్లాడుతూ పెద్ద సీతయ్య తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకోండ రాధాకిసోర్,మాజీ యంపిటిసి మాదాసు ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ కిరణ్,నాగుల్ మీరా,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ బోధనలో స్టేట్ లెవెల్ కాంపిటేషన్‌కు

# తోరేం జోష్ణవి, ఉయిక అక్షర ఎంపిక



**వాజేడు, రాజముద్ర న్యూస్ :** మండల కేంద్రం పెద్ద గొల్లగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల నుండి జనవరి 9న ములుగులో ఈఎల్ టిఏ వారు నిర్వహించిన ఇంగ్లీష్ బోధన విభాగంలో రాష్ట్ర స్థాయికి మూడు సార్లు ఎంపికైన సీనియర్ విభాగంలో తోర్రెం జోష్ణవి,జూనియర్ విభాగంలో ఉయిక అక్షర,జనవరి 24 న హైదరాబాద్ లో నిర్వహించే స్టేట్ లెవెల్ కాంపిటేషన్ ఎంపిక అయ్యారు. ఇంగ్లీష్ గైడ్ ఉపాధ్యాయులు బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఇర్ప కేశవరావు,స్టాఫ్ మెంబర్స్ పెండకట్ల బుచ్చిబాబు,తోలెం క్రిష్ణయ్య, పాయం తిరుపతమ్మ, పూనెం రోజారాణి,అట్టం రామారావు,కోడె భారతి,యాలం ఉమాదేవి గుండ్ల రాజు,సోడె రాంబాబు పాల్గొని విధ్యార్థినులను అభినందించారు.






# వీసా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచిన అమెరికా

**వాషింగ్టన్:** హెచ్-1బీ, ఎల్-1 వంటి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులను అమెరికా పెంచింది. 2,805 డాలర్ల నుంచి 2,965 డాలర్లకు పెంచింది. మార్చి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. మిగతా వీసా కేటగిరీల ప్రాసెసింగ్ ఫీజుల్లోనూ మార్పులు చేసింది. ఈమేరకు యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ఓ ప్రకటనను విడుదల చేసింది. జూన్ 2023 నుంచి జూన్ 2025 మధ్య ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఫీజు పెంచినట్లు వెల్లడించింది. వీసా దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి ఈ అదనపు రుసుమును వసూలు చేస్తారు. హెచ్-1బీ, ఎల్-1,ఒ-1,పీ-1, టీఎన్ వీసాల విషయంలో ప్రీమియం ఫీజు వి2,805 నుంచి వి2,965కు పెరగనుంది. ఎఫ్-1, జే-1 వంటి వీసాల విషయంలో ఫీజును వి1,965 నుంచి వి2,075కు పెంచింది. ఈ పెంపు ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రీమియం ప్రాసెసింగ్ సర్వీసులు అందించడానికి ఉపయోగిస్తామని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. ఇతర దేశాలతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థులు, వృత్తి నిపుణులపై ఈ ఫీజు ప్రభావం ఉంటుంది.


# గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకుంటాం : ట్రంప్



**వాషింగ్టన్:** గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి ప్రజలకు నచ్చినా.. నచ్చకపోయినా ఈ విషయంలో ముందడుగేస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయని ఆరోపిం చారు. రష్యా, చైనాలు తమ పొరుగు దేశాలుగా ఉండాలని కోరుకోవడం లేదని వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు. చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని తాము అనుకున్నామని.. కానీ అది సాధ్యం కాకపోవడంతో కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తుందన్నారు. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయని.. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయని ట్రంప్ పేర్కొన్నా రు. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలు ఎంచుకోవడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అమెరికాకు గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైందని పునరుద్ఘాటించారు. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమన్నారు. దీనిపై చర్చలు జరిపేందుకు వచ్చే వారం గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ అవుతారని తెలిపారు.

### వెనెజువెలా, అమెరికాలకు ప్రయోజనం

వెనెజువెలా నుంచి సేకరించిన చమురు నుంచి వచ్చే ఆదాయం వల్ల వెనెజువెలా ప్రజలతో పాటు అమెరికా ప్రజలకూ ప్రయోజనం ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. అక్కడ ఉన్న పెట్రోలియం నిల్వలను వెలికితీయడానికి ముందుకురావాలని అమెరికాలోని చమురు పరిశ్రమల యజమానులకు పిలుపునిచ్చారు. తాము చేపట్టిన ఈ చర్యల వల్ల ఇంధన ఉత్పత్తి పెరుగుతుందని, చమురు ధరలు తగ్గుతాయని అన్నారు. వెనెజువెలా (ఎవఅవఓబవశ్రీఖ)కు చెందిన చమురు కంపెనీలతోనూ ట్రంప్ సమావేశమయ్యారు.



# 'గ్రోక్ చాట్‌బాట్‌పై ఇండోనేసియా తాత్కాలిక నిషేధం

**యూఎస్ :** కృత్రిమ మేధ టూల్స్‌తో రూపొందించే అసభ్యకర, అశ్లీల కంటెంట్ ఆన్‌లైన్‌లో విపరీతంగా పెరిగిపోతుండటంపై భారత్ సహా పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇండోనేసియా కీలక నిర్ణయం తీసుకుంది. గ్రోక్ చాట్‌బాట్ వినియోగంపై తాత్కాలిక నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చర్యలు తీసుకున్న తొలి దేశంగానూ నిలిచింది. డిజిటల్ వేదికలో వస్తోన్న అసభ్యకర కంటెంట్‌ను మానవ హక్కులు, గౌరవం, పౌరుల భద్రతా ఉల్లంఘనగా తమ ప్రభుత్వం చూస్తోందని ఇండోనేసియా మంత్రి మోత్యా హాఫీద్ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులు సహా సమాజాన్ని ఇటువంటి కంటెంట్ నుంచి రక్షించేందుకే ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచంలో ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఇండోనేసియా ఆన్‌లైన్‌లో అసభ్యకర కంటెంట్ కట్టడికి కఠిన ఆంక్షలు అమలు చేస్తోంది. ఎక్స్‌లోని గ్రోక్ చాట్‌బాట్‌లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి భారత్ కూడా ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. అటువంటి కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఎక్స్‌ను ఆదేశించడంతోపాటు తీసుకున్న చర్యలపైనా నివేదిక కోరింది. ఈ మేరకు ఎక్స్ నివేదిక అందించగా.. మరింత సమాచారం కావాలని భారత ప్రభుత్వం ఆదేశించింది. ఇదే సమయంలో గ్రోక్ చాట్‌బాట్‌లో ఇమేజ్ జనరేషన్‌పై పరిమితి విధిస్తున్నామని, కేవలం ప్రీమియమ్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నట్లు ఎక్స్ ప్రకటించింది.

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక



# ప్రభాస్ ఓల్డ్ గెటప్ వచ్చేస్తోంది..

## 'ది రాజాసాబ్'లో కొత్తగా 8 నిమిషాలు యాడ్: మారుతి





**హైదరాబాద్:** ప్రభాస్ అభిమానులను మరింత ఉత్సాహ పరిచేందుకు 'ది రాజాసాబ్' మూవీలో కొత్తగా ఎనిమిది నిమిషాల సన్నివేశాలను యాడ్ చేస్తున్నామని, దర్శకుడు మారుతీ తెలిపారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురు చూసిన ప్రభాస్ ఓల్డ్ గెటప్ ఎపిసోడ్ అందులో ఉంటుందన్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' బాక్సాఫీస్ వద్ద రూ.112 కోట్లు వసూలు చేసింది. ఈ సందర్భంగా చిత్ర బృందం బ్లాక్‌బస్టర్ మీట్ నిర్వహించింది. కథనాయికలు నిధి అగర్వాల్, రిద్ధికుమార్, నిర్మాత విశ్వప్రసాద్, దర్శకుడు మారుతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మారుతి మాట్లాడారు.


### ప్రభాస్‌ను కొత్తగా చూపించాం..

"తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో షో సరైన సమయంలో పడలేదు. చాలా మంది ఇబ్బంది పడ్డారు. అందుకు నన్ను క్షమించండి. ఏది ఏమైనా ఈ అవకాశం ఇచ్చిన ప్రభాస్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను. ఒక మిడ్ రేంజ్ దర్శకుడు ప్రభాస్ సినిమా తీశాడనిపించేలా ఆయన చేశారు. ప్రభాస్‌ను ప్రేక్షకులు ఎలా చూడాలనుకుంటున్నారో అలానే చూపించాను. ఈ ప్రక్రియలో కాస్త కొత్తగా చూపించాలనుకున్నా. మైండ్ గేమ్‌గా సాగే క్లైమాక్స్ ఇప్పటివరకూ రాలేదని అందరూ అంటున్నారు. చివరి 40 నిమిషాలు అందరికీ నచ్చింది. ఇండియన్ స్క్రీన్‌పై ఇలాంటి నేపథ్యంతో మూవీ రాలేదని అంటున్నారు. ప్రభాస్‌తో నేను సింపుల్‌గా కమర్షియల్ సినిమా తీయొచ్చు కానీ.. ఇలాంటి కొత్త కథలను పెద్ద హీరోలు చేయాలని ఆయన ప్రయత్నించారు. కామన్ ఆడియన్స్‌కు చాలా మందికి ఈ సినిమా రీచ్ అయింది"

# రాజాసాబ్ తొలిరోజే @112 కోట్లు




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ.100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ.18కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36కోట్లు రాబట్టినట్లు సమాచారం.




## మనశంకరవరప్రసాద్ గారు టిక్కెట్లు ధరల పెంపునకు

# సర్కార్ గ్రీన్ సిగ్నల్

'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## భయంకర అనుభవాలు హీరోయిన్లకే కాదు

# హీరోలకు జరుగుతాయి

### చిత్రాంగద సింగ్ షాకింగ్ కామెంట్స్

ఇటీవల స్టార్ హీరోయిన్లు పబ్లిక్ ఈవెంట్లు, సినిమా ఫంక్షన్లకు హాజరయ్యే సమయంలో ఎదుర్కొంటున్న అనుభవాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొందరు అభిమానులు హద్దులు దాటి ప్రవర్తిస్తూ సెల్ఫీల కోసం ఎగబడడం, దగ్గరికి వచ్చి ముట్టుకునే ప్రయత్నాలు చేయడం హీరోయిన్లను భయాందోళనలకు గురి చేస్తోంది. ఇక ఇటీవల 'ది రాజాసాబ్ణ ఈవెంట్‌లో నిదికి ఎదురైన ఘటన ఇందుకు ఉదాహరణగా నిలిచింది. ఆ సంఘటన మరువక ముందే సమంతకూ ఇలాంటి చేదు అనుభవమే ఎదురవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వరుస ఘటనలతో హీరోయిన్లు ఏదైనా పబ్లిక్ ఈవెంట్‌కు రావాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడుతోందని టాక్. ఈ క్రమంలో తాజాగా.. బాలీవుడ్ హీరోయిన్ చిత్రాంగద సింగ్‌కూడా తనకు ఎదురైన భయానక అనుభవాలను వెల్లడిస్తూ షాకింగ్ కామెంట్స్ చేసింది. నిధికి జరిగిన సంఘటనల వీడియోలను చూసిన తర్వాత తాను తీవ్రంగా కలత చెందానని, అలాంటి పరిస్థితుల్లో హీరోయిన్ల భద్రతపై ఎవరు బాధ్యత తీసుకుంటారో అర్థం కావడం లేదని ఆమె వ్యాఖ్యానించింది. "జాన్ అబ్రహంతో కలిసి చేసిన 'ఐ, మీ ఔర్ మెయిన్ణ సినిమా ప్రమోషన్స్ సమయంలో ఢిల్లీలోని ఓ కాలేజీకి వెళ్లిన ఘటనను వివరించింది. స్టేజ్‌పైకి వెళ్లగానే జనం ఒక్కసారిగా గుమిగూడి పరిస్థితి అదుపు తప్పిందని చెప్పింది. అక్కడి నుంచి బయటపడేందుకు జాన్ తనను రక్షిస్తూ కారువైపు తీసుకెళ్లాడని, ఆ సమయంలో అతని వీపు మొత్తం గీతలతో నిండిపోయిందని తెలిపింది. అతను నన్ను కాపాడటానికి నా వెనక నిలబడ్డాడు. అందుకే అతనికే ఎక్కువ గాయాలయ్యాయి. కారులో కూర్చోగానే అతని వీపు చూసి నేను షాక్ అయ్యాను" అని చిత్రాంగద చెప్పుకొచ్చింది. అంతేకాదు, ఇలాంటి ఘటనలు కేవలం మహిళలకే కాదు, పురుష నటులకు కూడా జరుగుతాయని, పండుగలు, ఈవెంట్ల సమయంలో జనాలు అదుపు తప్పి కార్లపై దాడులు చేయడం కూడా తనకు గుర్తుందని పేర్కొంది. ఈ అనుభవాలన్నీ తనను తీవ్రంగా భయపెట్టాయని చిత్రాంగద సింగ్ భావోద్వేగంగా వెల్లడించింది.




# నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

### విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## సంక్రాంతికి అమెజాన్‌లో

# దండోరా రిలీజ్



తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com